
ప్రజాశక్తి
ఆదివారం 17 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'చలో కలెక్టరేట్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆగస్టు 22న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు మెస్‌ఛార్జీలను రూ.3000కి పెంచి మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, యశ్వంత్, సంతోష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కేరళకు పునాస మామిడి..!

○జోరందుకున్న ఎగుమతులు
○ఓనం పండుగ నేపథ్యంలో డిమాండ్
○ధరల విషయంలో రైతులు ఆందోళన

కందుకూరు నియోజకవర్గం నుంచి పునాసమామిళ్లు కేరళకు జోరుగా ఎగుమతి అవుతున్నాయి. కందుకూరు నియోజకవర్గంలని ఉలవపాడు, గుడ్లూరు మండలంలోని తెట్టు ,లింగసముద్రం మండలంలోని పెద్దపవని కేంద్రాలు దళారులు పునాస మామిళ్లను కేరళకు పంపిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ప్రత్యేకించి ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో సుమారు నాలుగువేల ఎకరాలలో పునాస మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. పచ్చళ్లకు, ఊరగాయలు పెట్టుకోవడానికి వినియోగించే ఈ పునాస మామిళ్లు సాధారణ మామిడి తోటలో పంట కోతలు పూర్తయిన తర్వాత పూతకు వస్తాయి.

ప్రజాశక్తి-కందుకూరు

ప్రతి ఏటా కందుకూరు ప్రాంతంలో జూలై -జనవరి మధ్య దశలవారీగా పనాస మామిడి తోటలు కాపునిస్తాయి. కేరళలో జరిగే ఓనం పండుగలో పునాసమామిళ్లు పచ్చళ్లు ,ఊరగాయలను ఇష్టంగా వినియోగిస్తారు. ప్రత్యేకించి ఓనం పండగలో భాగంగా తిరుఓనం నాడు ఏర్పాటు చేసే విందులో మామిడికాయల పచ్చడి తప్పనిసరి. ఓనసాధ్య అని పిలిచే ఈ విందులో సాంబారులోనూ పచ్చి మామిడి ముక్కలను వినియోగిస్తారు. ఏటేటా పంటల పండుగగా సాగే ఈ ఓనం పండుగ కేరళలో పది రోజులు పాటు సాగుతోంది. . ఈసారి ఈనెల 26న ఓనం ప్రారంభమై సెప్టెంబర్ 5 వరకు కొనసాగనుంది. మామిడి పచ్చళ్ల ప్రాశ్యచ్చర్యం రీత్యా వ్యాపారులు ఏటేటా కందుకూరు నియోజకవర్గం నుంచి పునాస మామిడికాయలను కేరళ రాష్ట్ర దిగుమతి చేసుకుంటుంది. ఓనం పండుగకు దాదాపు నెల రోజుల ముందు నుంచే ఈ నియోజకవర్గంలో నుంచి ఎగుమతులు ప్రారంభమవుతాయి. వారం రోజులుగా ఈ ఎగుమతులు ఊపందుకున్నాయి. తెట్టు,పెదపవని, ఉలవపాడు నుంచి ఎక్కువగా ఎగుమతులు జరుగుతున్నాయి. కొందరు కేరళ వ్యాపారులు ఉలవపాడు లోనే మకాం వేసి పునాస మామిడి కాయలను కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు కేరళ వ్యాపారులు ఇక్కడి దళారుల ద్వారా పనాస మామిళ్ళను దిగుమతులు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పునస మామిళ్ళ ధర టన్ను 50 నుంచి 55 వేల రూపాయల మధ్య తచ్చెట్లాడుతుంది. నాలుగు రోజుల ముందు వరకు టన్ను 60 వేల రూపాయల పలికినప్పటికీ ఇప్పుడు ధర తగ్గింది. ఓనం పండుగ సమయాలలో గతంలో పునాస మామిళ్ళ ధర 90వేల రూపాయలు పలికింది. పునాస మామిళ్ళ ధరలు ఊగిసాలాట లో ఉండటంతో రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. పైగా ఈసారి పునాస మామిడి పంట దిగుబడి నామమాత్రంగా ఉంది. ఉంది. గత జూన్ ,జూలైలో కురిసిన వర్షాల వల్ల పనాస తోటల్లో పూతలు దెబ్బ తినడంతో ఈసారి పంట దిగుబడి తగ్గింది.



మామిడితోటలోని పునాస కాయలు

కరేడులో పోలీసుల నిర్బంధకాండ

◆వాల్‌పోస్టర్ చించివేత
◆ఒకరు అరెస్టు
◆ప్రజాసంఘాల ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం, కరేడు ప్రాంతంలో పోలీసుల నిర్బంధకాండ కొన సాగుతోంది. ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు, ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉధృత పోరాటాలు నిర్వహిస్తున్నాయి. దాదాపు 50 రోజుల నుంచి వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈనెల 18న రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 'చలో కరేడు' కార్యక్రమానికి పిలుపు నిచ్చారు.అందులో భాగంగా జిల్లా వ్యాపితంగా రైతు సంఘాలు, ప్రజాసంఘాలు కరేడుకు తరలి వెళ్లాలని సిద్ధమవుతున్నాయి. ఈక్రమంలో శుక్రవారం రాత్రి కరేడు, ఉప్పరపాళెం, రామకృష్ణాపురం, తదితర ప్రాంతాల్లో వాల్‌పోస్టర్లను అతికించారు. ఈనెల18న కరేడుకు తరలిరావాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కరేడుకు ఎవరినీ రానివ్వకుండా భయభ్రాంతులు చేయడానికి పోలీసులు ప్రయత్నాలు మొదలు పెట్టారు .శనివారం సాయంత్రానికి పోలీసులు దగ్గరుండి చింపించారు. ప్రచారం నిర్వహిస్తున్న రామకృష్ణాపురానికి చెందిన గిరిజనుడు అంకమరావును అరెస్టు చేశారు. మరో వ్యక్తి విజయ్‌కుమార్ అరెస్టు చేయడానికి ప్రయత్నించగా తప్పించుకున్నట్లు తెలిసింది. కరేడులో ఏలాంటి ఆందోళనలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చొద్దంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చలో కరేడు కార్యక్రమాన్ని నిర్వహించుతీరుతామని రైతుసంఘాల, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపాలనుకుంటే రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ తెలిపారు. జిల్లా వ్యాపితంగా కరేడు ఉద్యమానికి సంఘీభావంగా రైతులు తరలిరావాలని ప్రయత్నిస్తుండగా పోలీసులు నిర్బంద కాండ ప్రదరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరేడులో ఉద్రిక్త, ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి.

సిపిఎం ఖండన

కరేడు ప్రాంతంలో రైతులు, ప్రజలు శాంతి యుతంగా తమ నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం నిర్బంద కాండ ప్రదర్శించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలు తమ పొలాలు, ఆస్తులు పోగొట్టుకొని నిస్సాహయ స్థితిలో తమ నిరసన తెలుపుతుంటే దాన్ని అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం అన్నారు. ప్రజలు తమ నిరసనను తెలియజేసే పరిస్థితి కూడా కరేడులో లేకుండా పోలీసులు ప్రవరిస్తున్నారని, ఇది సరైనది కాదన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందన్న విషయాన్ని ప్రభుత్వం,పోలీసులు గ్రహించాలన్నారు.

నేడు జెవివి నగర మహాసభ

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన భవన్లో ఆదివారం జన విజ్ఞాన వేదిక 18వ నగర మహాసభలు నిర్వహిస్తు న్నారు. ఈ మహాసభలో "డ్రగ్స్ రహిత సమాజ కోసం కషి చేద్దాం' అన్న అంశంపై సెమినార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జయప్రదం చేయాలని వారు కోరారు.



ప్రతిభావంతులకు కార్పొరేట్ విద్య

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ప్రతిభ కలిగిన విద్యార్థులు కార్పొరేట్ తరహా విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.9 వ డివిజన్ లోని చిన్న బాలయ్య ,14 వ డివిజన్ లోని మల్లెల సంజీవయ్య , 45 వ డివిజన్లోని నగరపాలక ఉన్నత పాఠశాలలను కమి షనర్ నందన్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పి 4 విధానంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశా లలను పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తామన్నారు.ఎసి నగర్లోని మల్లెల సంజీవ య్య పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థులతో మంత్రి ఫోటోలు దిగి వారికి మెరిట్ సాధించిన కరాటి విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు.



మాట్లాడుతున్నానాయకలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘ గుర్తింపు దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర కార్యదర్శి ఎస్ చక్రవర్తి, మాజీ జిల్లా అధ్యక్షులు వై రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బి సుధాకర రెడ్డి అధ్యక్షత వహించారు. సుధాకర రెడ్డి మాట్లాడుతూ సంఘానికి గుర్తింపు వచ్చి నేటికి 6 ఏళ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముందుకెళుతుందన్నారు. ఇంకా జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడారు. మహిళావిభాగం చైర్ పర్సన్ సుజాతాబాయి, సచివాలయ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు బషీర్, జిల్లా సంయుక్త కార్యదర్శి దినేష్, సిటీ యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, పెన్షనర్ సంఘ కోశాధికారి విశ్వనాథం ఉన్నారు.



కృష్ణాష్టమి వేడుకల్లో ఎంపిపి పెన్నా కృష్ణయ్య

కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని గోపాల్ నగర్‌లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసరణ కార్యక్రమం జరిగినది. సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. మండలం పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమ నిర్వాహకులు పెన్నా రమణయ్య, కే వీర ప్రసాదు ,పెన్నా శ్రీను, పెన్నా రమేష్, వేల్పుల శ్యాము, రాము,ఆవుల కొండలరావు, గంగాడి మహేంద్ర, ఆవుల మణి, గోగుల కోటేశ్వరరావు, తరుణ్ యాదవ్, భరత్,ఓంకారం వంశి పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 10వ డివిజన్ కు చెందిన వైసిపి నాయకులు జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. శనివారం నెల్లూరు నగరంలోని రాంజీ నగర్‌లోని వైసిపి కార్యాలయంలోజరిగిన ఈ కార్యక్రమంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీలో చేరినవారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



సిపిఎం నాయకులు కట్టా సతీష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న అభిమానులు

కట్టా సతీష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు స్థానిక అపోలో సెంటర్, 17వ డివిజన్ ప్రాంతంలోని జక్కా వెంకయ్య భవన్‌లో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కట్టా సతీష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. 17వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్‌కె నజీర్, మహిళా కార్యదర్శి పి.మహాలక్ష్మి అమ్మ, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు డి.శశిధర్, కార్యదర్శి గోను చైతన్య, శాఖ సభ్యులు బి.ప్రసాద్, కె.మోషన్న, ఎస్‌డి చాంద్‌బాషా, ఎం.మదు, ఎస్‌కె ఖాజాముద్దీన్, ఎస్‌కె భవాని, ఎ.హైమావతమ్మ, నారాయణమ్మ, బుజ్జమ్మ, సిహెచ్ దుర్గ, ఎం.ధనమ్మ, పద్మమ్మ ఉన్నారు.

ఆదర్శప్రాయుడు గౌతు లచ్చన్న



లచ్చన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జెసి కార్తీక్

ప్రజాశక్తి-నెల్లూరు : స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అన్నారు.శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఇతర బిసి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం గౌతు లచ్చన్న పోరాటం చేసిన విధానమే సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి కూడా ఉపయోగపడుతుందని కొనియాడారు. బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, మత్స్యశాఖ జెడి కె. శాంతి, బీసీ నాయకులు జనార్ధన్ రాజు, జనార్ధన్ గౌడ్, ఉప్పు భాస్కర్, పద్మజా యాదవ్, శ్రీనివాసులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి ఎస్‌పి జి.కృష్ణకాంత్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. శనివారం డాక్టరు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ లచ్చన్న రైతుల హక్కులు సాధన కోసం, ఓటు హక్కు లేని ప్రజల కోసం పోరాడారన్నారని కొనియాడారు. పలాసలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని, బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజల మెప్పు పొందారని తెలిపారు.



ఎస్‌పి కార్యాలయంలో..

హత్య కేసులో నిందితులు అరెస్ట్



ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక మూలపేట వద్దనున్న అలంకార్ సెంటర్ సమీపంలోని విక్టోరియా గార్డెన్ వీధి ప్రాంతంలో ఈ నెల 13వ తేదిన చోటు చేసుకున్న హత్య కేసుకు సంబంధించి సయ్యద్ నూరుద్దీన్, షేక్ ఉస్మాన్ అలియాస్ దావూ అను ఇద్దరు నిందితులను చిన్నబజారు పోలీసు స్టేషన్ అధికారులు అరెస్టు చేశారు. శనివారం చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో సిఐ సిహెచ్. కోటేశ్వరరావు హత్య కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేసిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ లైక్ (30) మృతుడు బుధవారం మధ్యాహ్నం 12.45 సమయంలో విక్టోరియా గార్డెన్స్ వీధిలో వెళ్తున్నాడు.అతని స్నేహితులు నూరు, దావూ అను వ్యక్తులు అడ్డగించి కత్తులతో పొడిచి పారిపోయారు. ఈ ఘటనపై మృతుడికి సోదరుడైన షేక్ రఫీ పిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశానుసారం, అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ సూచనల మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరు నిందితులు భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలోని టిడ్కో ఇళ్లకు సమీపంలో ఉండగా అరెస్టు చేశారు. వారి నుంచి హత్యకు వినియోగించిన కత్తులు, స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసు విచారణలో మృతిచెందిన షేక్ లైక్ నిందితుడి నూరుద్దీన్ భార్యతో చనువుగా ఉండేందుకు ప్రయత్నిస్తూ ఉండేవాడని, ఈ క్రమంలో లైక్ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో నూరుద్దీన్, అతని స్నేహితులు ఉస్మాన్ అలియాస్ దావు సహకారంతో ఈ హత్యకు పాల్పడ్డారని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభను కనపరిచిన సిఐ సిహెచ్ కోటేశ్వరరావు, ఎస్ఐ ఎ.అయ్యప్ప, అబ్దుల్ రజాక్, క్రైం పార్టీ హెడ్ కానిస్టేబుల్ సురేష్, హుస్సేన్, కానిస్టేబుల్స్ శ్యాం, సుబ్బారావు, రియాజ్, తదితరులను ఏఎస్‌పి, డిఎస్‌పిలు అభినందించారు.

ఆటో ట్రాన్స్‌పోర్టు మహాసభలను జయప్రదం చేయండి


ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 24వ తేదీన ఒంగోలులో జరుగు ఆటో ట్రాన్స్‌పోర్టు 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం వెంకటాచలం మండలం, కాకుటూరు ఎఫ్‌సిఐ గోడౌన్స్ టు గొలగమూడి వెంకయ్య స్వామి గుడి ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు రఫీ, రవిచంద్ర ల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కె.సురేష్, మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడారు. ఈనెల 24వ తేదీ ఒంగోలులో జరుగు ఆటో ట్రాన్స్పోర్ట్ మహాసభలకు ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కు ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్ల పై అధిక ఛలానాలు విధించేందుకు గత ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెంబర్ 21 రద్దు చేస్తానన్నారు. నేటికీ జీఓ నెంబర్ 21 రద్దు కాలేదని, అదేవిధంగా ఫ్రీ బస్సు రూపంలో ఆటో కార్మికులు నష్టపోతారన్నారు. కాబట్టి, ఆ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించి ఆర్థికంగా ఆదుకోవాలని, లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కి సంవత్సరానికి 25 వేల రూపాయలు సాయం అందించాలన్నారు. ఆటో డ్రైవర్లకు వెంటనే సంక్షేమ బోర్డు ప్రకటించాలని, ఆర్టీఓ జరిమానాలు, చలానా ఛార్జీలు తగ్గించాలని కోరుతూ ఈ నెల 24వ తేదీ ఒంగోలు లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక సిఐటియు నాయకులు ఇరగాలయ్య, కిష్టయ్య, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సచివాలయాలలో ఆరోగ్య కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి పొందిన పలువురు ఉద్యోగులకు అత్యంత ఘనంగా సన్మానాలు జరిగాయి. వివరాల్లో కి వె ళితే...జిల్లా వ్యాప్తంగా 280 మంది సచివాలయం కార్యదర్శులు ఉద్యోగోన్నతి పొందిన విషయం తెలిసిందే. దాంతో ఇప్పటి వరకు సచివాల యాల లో కేటగిరి-3 కింద విధులు నిర్వర్తిస్తున్న సహాయకులు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాలలో గ్రేడ్ -2 గా ఉద్యోగోన్నతులు పొందడం జరిగింది. ఈ మేరకు తోటపల్లిగూడూరు మండలం నుం చి ఎస్. రజని కుమారి, పెరుగుపల్లి కవిత, సందూరు సు ప్ర జ, దామవరపు ప్రశాంతి, మేదూరి పోలమ్మలు జి. ఎ స్. ఏఎన్ఎం జి- 3 నుంచి ఎంపీహెచ్ఏ (ఎఫ్) గ్రేడ్-2 లు గా ఉద్యోగోన్నతి పొందారు. ఉద్యోగోన్నతి పొందిన వారి కి శనివారం వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు. మెడికల్ ఆఫీసర్, డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం చేశారు. ఆరో గ్య సిబ్బంది వారికి శాలువాలు కప్పి, మెమెంటోలు అం దించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక, ఆరోగ్య సిబ్బంది వారిని అభినందించి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహోద్యోగులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న వ్య.కా.స జిల్లా కార్యదర్శి ఎం పుల్లయ్య

'ఉపాధి' బకాయిలు విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మనుబోలు మండల మహాసభ మండలంలోని కుడితిపల్లి గ్రామంలో టి దేవదానం అధ్యక్షతన జరిగినది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య హాజరై మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మికుల గ్రామీణ పేదల కోసం పార్లమెంట్లో పోరాడితే తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించిందన్నారు. గ్రామాల్లో కూలీలకు ఎక్కడ 20 రోజుల కన్నా ఎక్కువ పని కల్పించిన పరిస్థితి లేదన్నారు. ఎక్కడ వంద రోజులు పని కల్పించిన పరిస్థితి కూడా లేదు చేసిన పనికి నెలల తరబడి కూలీలు బకాయిలు ఉన్నాయని వెంటనే కూలీలు బకాయిలు చెల్లించాలన్నారు. జిపిఎస్ విధానంతో రెండుసార్లు ఫోటోలు తీయాలనే పద్ధతితో కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో అనేక మండలాల్లో లక్షల్లో అవినీతి జరిగినట్లు సోషల్ ఆడిట్లో తేలుతుంది అయినా అధికారులు నిమ్మకు నీరు ఇచ్చినట్లు ఉంటున్నారు అధికారులు అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ కార్మిక సంఘంనూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది మండల గౌరవ అధ్యక్షులుగా బీసీ భాస్కర్ అధ్యక్షులుగా మాస్ వెంకటేశ్వర్లు కార్యదర్శిగా తలారి దేవదానం మరో 13 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చలో కరేడు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఉలవపాడు మండలం, కరేడు గ్రామంలో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ సిపిఎం ఈనెల 18వ తేదీ చలో కరేడు కార్యక్రమం చేపట్టనుంది. ఈ మేరకు మండలంలోని నరుకూరు సెంటర్లో సీపీఎం ప్రతినిధులు శనివారం "చలో కరేడు" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా, మోచ ర్ల రాధయ్యలు మాట్లాడుతూ ఇండో సోలార్ పరిశ్రమ కోసం ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణను వ్యతిరేకించాలని, కరేడు గ్రామ ప్రజల గ్రామసభ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశా రు. ఈ సందర్భంగా చలో కరేడు కార్యక్రమాన్ని జయప్ర దం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో శివ, సుబ్బయ్య, యాసిన్, సునీల్, నారాయణ, భార్గవ్, ఆకుల సునీల్, గిరి, కామేశ్వరరావు పా ల్గొన్నారు.

చలో కరేడు జయప్రదానికి పిలుపు

రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల పోస్టర్ ఆవిష్కరణలు


అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం

18న సోమవారం జరిగే చలో కరేడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల రైతుసంఘం, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారి ఆధ్వర్యంలో చలో కరేడు వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో జరుగుతున్న బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ 18న చలో కరేడు కార్యక్రమాన్ని జిల్లా రైతుసంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరేడు గ్రామంలో సంవత్సరానికి మూడు పంటలు పండే భూములను అదానీ కార్పొరేట్ సంస్థ ఇండోసోల్ పరిశ్రమ కోసం ప్రభుత్వం చేపట్టిన బలవంత భూసేకరణను రద్దు చేయాలని రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తమ భూములు ఇవ్వమని కరేడు రైతులు, ప్రజలు గ్రామంలో జరిగిన గ్రామసభలో జిల్లా అధికారుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ తీర్మానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో సెజ్‌ల పేరుతో వేల ఎకరాల భూములు పరిశ్రమల కోసం రైతుల నుంచి ప్రభుత్వం తీసుకున్నారని ఆ భూమిలో ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. మొదట పరిశ్రమల కోసం తీసుకొన్న భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి తర్వాత అవసరాల నిమిత్తం రైతుల వద్ద నుండి భూ సేకరణ చేయాలన్నారు. రైతుల వద్ద నుండి బలవంతపు భూ సేకరణ చేయకూడదని రైతుసంఘం, ప్రజా సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల నుండి బలవంతపు భూ సేకరణ జరుపుతున్న కరేడు గ్రామంలో జరిగే సభలో రైతులు, ప్రజలు పాల్గొని చలో కరేడు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతుసంఘం మండల కార్యదర్శి మస్తాన్, రైతుసంఘం మండల నాయకులు డాక్టర్ సుబ్బారాయుడు, గాడి సుధాకర్, పెద్దమస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : ముత్తుకూరులోని శ్రామిక భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం చలో కరేడు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్కరాదయ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు పాల్పడడం సమంజసం కాదని కరేడు భూములను కాపాడాలని వారు కోరారు. సిఐటియు కృష్ణపట్నం క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ 18వ తేదీన చలో కరేడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, జులై 4వ తేదీ జరిగిన కరేడు ప్రజాభిప్రాయ సేకరణ సభలో ఆ గ్రామ ప్రజలందరూ తమ భూములు ఇండోసోల్ కంపెనీకి ఇవ్వమని అధికారుల సమక్షంలో రాతపూర్వకంగా తీర్మానం చేసినప్పటికీ బలవంతంగా భూములు లాక్కోవాలని చూడడం తగదని వారు కోరారు. ఆగస్టు 18వ తేదీన జరిగే చలో కరేడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముత్తుకూరు మండల ప్రజాసంఘాలను వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ షా, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మన్నే పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.


ముత్తుకూరులో.. పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులు

ప్రజాశక్తి-కావలి

కావలి మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో శనివారం సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వాతంత్య్ర సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ 1909 ఆగస్టు 16న అనాటి గంజాం జిల్లా సోంపేటలోని ఒక మారుమూల పల్లెలో జన్మించిన గౌతులచ్చన్న తన జీవిత పోరాటాలతో సర్దార్ అనిపించుకున్నారన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం జీవితకాలం అంతా పోరాడారన్నారు. ఆయన జీవితమంతా ప్రజాపక్షానే ఉన్నారు. అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా కూడా తాను సిసలైన ప్రజా నాయకుడిని అని ఎలుగెత్తి చాటారని తెలిపారు. గౌతులచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎంఎల్‌ఎ కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబూరావు, పొట్లూరు శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, బెజవాడ ప్రసన్నకుమార్, ఎల్లంటి వెంకటరమణయ్య, దావులూరు వెంకటేశ్వర్లు, అక్కిలగుంట సూర్యప్రకాశరావు, జనిగర్ల మనోహర్, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-సంగం



స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద డిఎస్‌సి 2003 టీచర్ల ఫోరం ఎపి జిల్లా కన్వీనర్ బత్తూరు మోహన్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. సిపిఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు నినాదాలు చేశారు. డిఎస్‌సి 2003 టీచర్ల మహాధర్నా కార్యక్రమం గోడప్రత్రికను ఆవిష్కరించారు. 25వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని డిఎస్‌సి 2003 టీచర్ల విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57ను రాష్ట్రంలో కూడా అమలు చేసి 2004వ సంవత్సరమునకు ముందుగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వ పాలనాపరమైన సమస్యల వల్ల నియామకాలు ఆలస్యమైన 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులు, పోలీసులు ఇతర శాఖలలోని ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగం మండల అధ్యక్షులు నల్లమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాలి శివకుమార్ ఉపాధ్యాయులు కిషోర్, జయప్రకాశ్ రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని ఎఎస్‌పేట నుంచి ఆత్మకూరుకు కనీసం ఒకటి రెండు సర్వీసులైన ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్త్రీ శక్తి అనే పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. కానీ ఈ పథకం వల్ల ఎఎస్‌పేట నుంచి ఆత్మకూరుకు వెళ్లేందుకు అదేవిధంగా కావలి ఎడవల్లి, చౌట భీమవరం తదితర గ్రామాలకు ఆర్‌టిసి వారు స్పందించి, బస్సు సౌకర్యాన్ని నూతనంగా ఏర్పాటు చేయాలని, గ్రామస్తులు కోరుతున్నారు. ఎఎస్‌పేట మండల కేంద్రంలో నుంచి ఎక్కువగా నెల్లూరుకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయని, అతి దగ్గరలోని ఆత్మకూరుకు ఆటోలోనే ఎక్కువగా ప్రయాణం కొనసాగిస్తున్నారని కావున ఈ విషయాన్ని గమనించి కొత్త సర్వీసులను ఏర్పాటు చేయాలని కొంతమంది మహిళలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ విషయాన్ని ఆర్‌టిసి వారు గమనించి తగు ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు.

జనసేన నేత సిద్ధు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి



జనసేన పార్టీ యువ నాయకుడు, వెంకట సిద్దార్థ (సిద్ధు) జన్మదిన వేడుకలు శనివారం కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. సిద్ధుకి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించారు. 200మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదాతలను అభినందించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం ఎంఎల్‌ఎ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువనాయకుడిగా సిద్ధు అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నాడని తెలిపారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న అయన జీవితంలో సెటిల్ కావడానికి, సంసారం ఈదడానికి కావల్సిన డబ్బు కూడా సంపాదించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్‌బాబు, తిరివీధి ప్రసాద్, రెడ్‌క్రాస్ రవిప్రకాష్, బెజవాడ ప్రసన్న కుమార్, జనసైనికులు పాల్గొన్నారు.

పలుచోట్ల కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :



ఆత్మకూరు పట్టణంలోని టెంకాయ తోపు శ్రీ రాధాకృష్ణ ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందకు వచ్చిన భక్తులతో ఉదయం నుంచి ఆలయంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సోమవరపు యానాది రెడ్డి, ఆలయ అర్చకులు రామయ్య స్వామి మాట్లాడుతూ సాయంత్రం నాలుగు గంటలకు ఉట్టి మహెూత్సవం తీన్మార్ శబ్దాలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎక్కువమంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామంలో లీలా మానస పురుషుడైన, భక్తజన రక్షకుడై వెలసియున్న శ్రీకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని, రుక్మిణి శ్రీకృష్ణుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శాశ్వత ఉభయకర్తలైన కీర్తిశేషులు సింగంశెట్టి వెంకట్రామ్ శెట్టి, వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం (ఆత్మకూరు) వారి కుమార్తెలు, అల్లుళ్ల వరుసగా పరిటాల రామకష్ణ వారి ధర్మపత్ని వెంకటలక్ష్మి, చీపిరాల.వెంకటేశ్వర్లు వారి ధర్మపత్ని హైమావతి పాల్గొని దగ్గరుండి, గుడి పూజారి తో కలసి కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ మందిర ప్రెసిడెంట్ రాజా సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వాకిచర్ల విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని సీతారాంపురం కురవ వీధిలో ప్రత్యేక పూజలు జరిపి, వారి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కోలాటం, పాట కచేరి, భక్తి పాటలతో శ్రీకృష్ణుని ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు హౌస్ తోట పుట్ట వీధిలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రబోధ రాకాసి కష్ణ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో రాకాసి కృష్ణ, శ్రీహరి, పముజుల నాగయ్య, మక్తల సుమలత, శ్రీదేవి, ధనమ్మ, కావ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.


మాట్లాడుతున్న మత్స్యకారులు

మత్స్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా.. మత్స్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని జువ్వలదిన్నె మత్స్యకారులు పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన మత్స్యకారుల సమావేశంలో నాలుగు జిల్లాల నుండి 50 గ్రామాల మత్స్యకార పెద్దకాపులు, చిన్న కాపులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార సమస్యలను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, చేపల వేటే తమ వృత్తిగా బతుకుతున్న తమను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకోవడానికి తప్ప తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. తమిళనాడుకు చెందిన బోటు పది రోజులు క్రితం ఆంధ్రాలోకి ప్రవేశించిందని, దాన్ని మైపాడు, కృష్ణాపురం మత్స్యకారులు ప్రాణాలు తెగించి ఆ బోటును జువ్వలది గ్రామంలోని ఫిషింగ్ హార్బర్‌కు తీసుకొచ్చామని తెలిపారు. రూల్స్ ప్రకారం తమిళనాడు వారు ఆంధ్రలో చేపల వేటకు రాకూడదని నిబంధన అతిక్రమించి తమిళనాడు జాలర్లు తమ పెద్ద బోట్లతో వారు మన ఆంధ్రాలోకి ప్రవేశించి మన మత్స్యకార సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా స్పందన లేదని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆంధ్ర తీరంలో ఉన్న మత్స్యకార గ్రామాలు ఉన్న మత్స్యకారులు ఏకమై ప్రాణాలకు తెగించి మా మత్స్య సంపదను తాము కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం ,బాపట్ల ,తిరుపతి గ్రామాల మత్స్యకారులు, సుమారు వందమందికి పైగా మత్స్యకారులు, మత్స్యకార గ్రామాల పెద్దకాపులు, చిన్నకాపులు తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

విధి నిర్వహణలో సేవలు అందించిన బుచ్చిరెడ్డిపాలెం తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లుకు 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సేవలకు గానూ జిల్లా కలెక్టర్ ఆనంద్, మంత్రి నారాయణ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఉత్తమ సేవా పురస్కారమును అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం పలువురు రాజకీయ నాయకులు, రైతులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం తనను సత్కరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

హాస్టల్ విద్యార్థినులకు రెడ్‌క్రాస్ అండ..

ప్రజాశక్తి-కావలి


మాట్లాడుతున్న ఆర్‌డిఒ వంశీకృష్ణ

కావలి ఆర్‌డిఒ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎస్.సి. సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో ఉంటున్న విద్యార్థినులకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ యం సన్నీ వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం వసతి గృహ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ వసతి గృహాన్ని రెడ్‌క్రాస్ దత్తత తీసుకుని, విద్యార్థినులకు కనీస అవసరాలు కల్పించడం ప్రారంభించామన్నారు. దాత కనమర్లపూడి కోటేశ్వరరావు సహకారంతో అన్నీ సబ్జెక్టులకు ట్యూషన్ సెంటర్ నిర్వహిస్తున్నామని, క్రొత్త సీలింగ్ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేశామని, తరచుగా నిపుణులచే వ్యక్తిత్వ వికాస, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థినులు హాస్టల్ నుండి బయటకు వెళ్లే సమయానికి ఇంగ్లీషు భాషలో నిష్ణాతులుగా మలుస్తామని వివరించారు. విద్యార్థినులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. కార్యక్రమంలో తన భార్య జయలక్ష్మి జ్ఞాపకార్థం 100 చాపలు అందించిన ఇలింద్ర మాధవరావు, 10 ఎమర్జెన్సీ ట్యూబ్ లైట్లు సమకూర్చిన బోరెడ్డి రజనీలను ఆర్‌డిఒ సత్కరించారు. వైద్యశిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలు తెలియజేశారు. మందులు సమకూర్చారు. దంతవైద్యులు డాక్టర్ రాధిక, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ మాధురి, డాక్టర్ నళిని పద్మ (స్త్రీల వైద్య నిపుణులు) డాక్టర్ టి రమ్య (మానసిక వైద్యులు) శిబిరంలో పాల్గొన్నారు. ఇకపై తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. రెడ్‌క్రాస్ తరపున హాస్టల్ సబ్ కమిటీ కన్వీనర్ సోమశిల స్వర్ణలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతయ్య, వార్డెన్లు సునీత, మంజుల, ప్రసూన, ట్యూషన్ సెంటర్ టీచర్లు శిరీష, లలిత, హిమబిందు, ఆశా వర్కర్లు శైలజ, హజరత్తమ్మ, కావలి రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, తలసేమియా కమిటీ సభ్యులు, విశ్రాంత ఎంఇఒ కల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గత ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చూపలేదని కూటమి ప్రభుత్వం వస్తే, విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని, విద్యతో విప్లవం తీసుకువస్తామని, 14 నెలలు పూర్తి చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోగా మరింత జఠిల మయ్యాయని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలకు సర్టిఫికెట్స్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా కళాశాలల యాజమాన్యం ఖాతాలోనే డబ్బులు వేస్తామని చెప్పి, నేటికీ రూ.6400 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల సర్టిఫికెట్లకు అటంకాలు సృష్టిస్తుందని విమర్శించారు. నేటికీ విద్యార్థులు ఫీజు బకాయిలు రాక తీవ్రమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 22వ తేదీన జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ కావలి పట్టణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.6400 కోట్లు వెంటనే విడుదల చేయాలని, జిఒ నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.3వేల వరకు మెస్ బిల్లులు పెంచాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సొంత భవనాలను నిర్మించాలని ఇంకా మరికొన్ని విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు వి.అభిలాష్, నాయకులు యస్.కె.అస్మత్, వై.జయంతి, కే.మొక్షిత్, వెంకటాబాల్, కే.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి అవమానం

ప్రజాశక్తి-సీతారాంపురం

మండలంలోని మారంరెడ్డిపల్లి సచివాలయం లో స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న సచివాలయ ఉద్యోగులు జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. కానీ జాతీయ జెండా ఉదయం 8:30 గంటలోపు జెండా వందనం చేసి సాయంత్రం 4:30 గంటలోపు జెండాను తీసి ఆఫీస్‌లో భద్రపరచడం జరుగుతుంది. కానీ మారంరెడ్డిపల్లె గ్రామ సచివాలయ సిబ్బంది జెండాను తీసి భద్రపరచడం కాకుండా జాతీయ జెండాను గాలికి వదిలేసి వెళ్ళిపోయారు. దానిని బట్టి చూస్తే సచివాలయ సిబ్బందికి దేశభక్తి ఎలా ఉందో అర్థమవుతుందని తెలుసుకోవచ్చన్నారు. ఈ సచివాలయ సిబ్బందికి వీరి సబర్డినేట్ అధికారి ఎంపిడిఒ వీరికి మన దేశ స్వాతంత్ర్యం గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తించిన ఈ సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు ఏమందిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- రైతు సంఘాల సమైక్య నేత మాలకొండా రెడ్డి

ప్రజాశక్తి-కావలి



సమాజం లో ఆరుకాలం కష్టపడి పండించిన వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కావలి డివిజన్ రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు ఎం.మాలకొండా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు అప్పుల్లో పుట్టి,అప్పుల్లో పెరుగుతున్నారని ఒక నానుడి, అయితే పెట్టుబడి పెట్టి కష్టపడి వేరుశనగ పంట పండించిన రైతులకు ఖర్చులు పెరిగి దిగుబడి తగ్గినది. కావున ప్రభుత్వంవెంటనే స్పందించి వేరుశనగ పంట రైతుల ను ఆదుకొని గిట్టుబాటు ధరను కల్పించాలని మాలకొండారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ పూర్వవిద్యార్థిని వేదవతి మృతి

ప్రజాశక్తి-కావలి


వేదవతి (ఫైల్ ఫొటో)


నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థిని నాయకురాలు వేదవతి అనారోగ్యం తోటి చనిపోయారు. వారి మృతికి శనివారం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య, కాంటాక్ట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు బి.వెంకట్, కెవిపిఎస్ కే జాన్, డివైఎఫ్‌ఐ అడపాల సురేషు, యుటిఎఫ్ నాయకురాలు బి.శ్రీదేవి, రమాదేవి, ఎం.వెంకట రమణయ్య, కుటుంబ సభ్యులు వేదవతికి నివాళులర్పించి జోహార్లు అర్పించారు. వేదవతి చదువుకునే రోజుల్లో జవహర్ భారతి కాలేజీలో ఎస్‌ఎఫ్‌ఐలో చాలా చురుకుగా పనిచేసే, విద్యార్థి ఎన్నికలలో లేడి రెప్రెంటట్టుగా పోటీ చేశారని తెలిపారు. అదేరకంగా కాంటాక్ట్ లెక్చర్ ఉద్యోగం వచ్చిన తర్వాత వారి హక్కుల కోసం పర్మినెంట్ చేయాలని జరిగిన ఉద్యమంలో సమర శీలంగా పోరాడారన్నారు. వారి కుటుంబం ఉపాధ్యాయ హక్కుల కోసం అభ్యుదయ ఉద్యమాలు కోసం కృషి చేసిన మధుసూదన్ రావు పెదనాన్న రమణయ్య వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న వేదవతికి కావలి సిపిఎం కమిటీ ఘనంగా నివాళులర్పిస్తుందని తెలిపారు. ఆమె ఆశయాన్ని కొనసాగించాలని అభ్యుదయ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఈ సందర్భంగా నాయకులు వ్యక్తం చేశారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ, రామస్వామిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంలో వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో లేళ్ళపల్లి వెంకట కిషోర్, ధన్యాసి శ్రీధర్, పొంతగని శివకోటయ్య, దార మాల కొండయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

